భారత్‌పైనా బాదుడే

ఏప్రిల్ 2 నుంచి సుంకాలు • వైట్‌హౌజ్‌లో ప్రకటించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్

చుట్టుముట్టిన ట్రేడ్ వార్ భయాలు • ప్రతిగా టారిఫ్‌లతోనే బదులిస్తున్న ఆయా దేశాలు

అంతర్జాతీయ వాణిజ్య సమరానికి సర్వం సిద్ధం చేస్తున్నారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.

ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు పెద్దన్నగా వ్యవహరించే అగ్రరాజ్యాధిపతే.. ప్రతీకార సుంకాలకు ముహూర్తం ఖరారు చేశారు మరి.

వచ్చే నెల నుంచి భారత్‌సహా చైనా, మరికొన్ని దేశాలపై అధిక టారిఫ్‌లుంటాయని వైట్‌హౌజ్‌లో ట్రంప్ ఇప్పుడు అధికారికంగా ప్రకటించారు.

న్యూయార్క్/వాషింగ్టన్/న్యూఢిల్లీ, మార్చి 5: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పట్టిన పట్టు వీడటం లేదు. తమ దేశ వస్తూత్పత్తులపై అధిక సుంకాలు వేస్తున్న దేశాలపై త్వరలో ప్రతీకార సుంకాలు తప్పవంటూ గతకొద్ది రోజులుగా హెచ్చరిస్తూ వస్తున్న ట్రంప్.. అన్నంత పనికి రెడీ అయ్యారు. ఏప్రిల్ 2 నుంచి భారత్, చైనా మరికొన్ని దేశాలపై అధిక సుంకాలుంటాయని అధికారికంగా ప్రకటించారు. రెండోసారి అగ్రరాజ్యానికి అధ్యక్షుడైన ట్రంప్.. వైట్‌హౌజ్‌లో తాజాగా తొలిసారి జరిపిన కాంగ్రెస్ జాయింట్ సెషన్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా అమెరికా నుంచి దిగుమతి అవుతున్న గూడ్స్‌పై భారత్ అధిక సుంకాలు వసూలు చేస్తున్నదని విమర్శించారు. ఇది ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని ఆక్షేపించారు. అందుకే తామూ అదే స్థాయిలో ఆయా దేశాలపై పరస్పర సుంకాలకు దిగబోతున్నట్టు తేల్చిచెప్పారు. దీంతో ఒక్కసారిగా వాణిజ్య యుద్ధం భయాలు చుట్టుముట్టాయి.

ట్రంప్ ఏమంటున్నారు?

- సుంకాలపై భారత్ చాలా కఠినం.
- భారతీయ మార్కెట్‌లో అమ్మాలంటే అమెరికా సంస్థలకు కష్టంగా మారుతున్నది.
- 30-60 శాతం.. కొన్నింటిపై 70 శాతం, ఆపైనే సుంకాలను విధిస్తున్నారు.
- అమెరికా ఆటోమొబైల్ కంపెనీలు తమ కార్లను భారత్‌లో అమ్మడం గగనమే.
- భారత్‌తో అమెరికా వాణిజ్య లోటు దాదాపు 100 బిలియన్ డాలర్లుగా ఉన్నది.
- దక్షిణ కొరియాకు మిలిటరీ సాయం చేశాం. ఎన్నో రకాలుగా అండగా ఉన్నాం. అయినా అమెరికాపై 4 రెట్లు అధికంగా సుంకాలు వేస్తున్నది ఆ దేశం. అలాగే సగటున చైనా రెండు రెట్లు ఎక్కువగా టారిఫ్‌లు వేస్తున్నది.
- అమెరికాపై ఎంత సుంకాలు వేస్తారో.. అంతే సుంకాలు ఆ దేశాలపై ఉంటాయి. కెనడా, మెక్సికోలకు సాయం చేసినా అపకారమే చేస్తున్నాయి. అందుకే ప్రతీకార సుంకాలకు దిగుతున్నాం.

100 శాతానికిపైగా..

'అమెరికా నుంచి భారత్‌లోకి దిగుమతి అవుతున్న ఆటోమొబైల్స్‌పై అక్కడ 100 శాతానికిపైగా టారిఫ్‌లు పడుతున్నాయి. ఇది అస్సలు సరికాదు. నిజానికి దశాబ్దాల కాలం నుంచి అమెరికా వస్తూత్పత్తులపై ఆయా దేశాలు అధిక సుంకాలు వేస్తున్నాయి. యూరోపియన్ యూనియన్ సభ్య దేశాలు, చైనా, బ్రెజిల్, ఇండియా, మెక్సికో, కెనడాల గురించి మీరు వినే ఉంటారు. అమెరికా కంటే ఎక్కువగా టారిఫ్‌లు వేస్తున్న దేశాల సంఖ్య లెక్కే లేదు మరి. ఇప్పుడు వాటన్నిటిపై అమెరికా కూడా అధిక టారిఫ్‌లు వేసేందుకు సిద్ధమైంది' అని ట్రంప్ అన్నారు. గత నెల అమెరికా పర్యటనకు వెళ్లిన ప్రధాని మోదీతో కూడా ప్రతీకార సుంకాలు తప్పవని ట్రంప్ స్పష్టం చేసిన సంగతి విదితమే.

ప్రతీకార సుంకాలు

ట్రంప్ ప్రకటన నేపథ్యంలో ఆయా దేశాలూ ప్రతీకార సుంకాలకు సై అంటున్నాయి. ఆదివారం తమ నిర్ణయం వెల్లడిస్తామని మెక్సికో తెలిపింది. చైనా కూడా అమెరికా నుంచి తమ దేశంలోకి దిగుమతి అవుతున్న ప్రధాన వ్యవసాయోత్పత్తులపై 15 శాతం వరకు అదనపు సుంకాలు తప్పవని హెచ్చరించింది. కెనడా ఈ నెల 4 నుంచే ప్రతీకార సుంకాలకు దిగింది. 30 బిలియన్ డాలర్ల విలువైన అమెరికా గూడ్స్‌పై 25 శాతం సుంకాలు వేసింది. అయితే కెనడా, మెక్సికోలపై 25 శాతం అదనపు టారిఫ్‌లను వేస్తున్న అమెరికా.. చైనాపై 10 శాతం అదనపు టారిఫ్‌లను వేసింది. మొత్తానికి ట్రంప్ సుంకాలు మొదలైతే వచ్చే నెలలో వాణిజ్య యుద్ధం తీవ్ర స్థాయికి చేరడం ఖాయమే.

గోయల్ మంత్రాంగం ఫలించేనా!

(స్పెషల్ టాస్క్ బ్యూరో)

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తరచూ భారత్‌పై పరస్పర సుంకాలు విధిస్తామని ప్రకటిస్తుండటంతో కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ అన్ని కార్యక్రమాలు రద్దు చేసుకొని హడావుడిగా అమెరికాకు బయల్దేరారు. ఇటు గోయల్ అగ్రరాజ్యానికి చేరుకొన్నారో లేదో ఏప్రిల్ 2 నుంచి ప్రతీకార సుంకాలే అంటూ వైట్‌హౌజ్ సాక్షిగా ప్రకటించేశారు ట్రంప్. దీంతో అక్కడి వాణిజ్య మంత్రి హోవర్డ్ లుట్నిక్, ట్రేడ్ రిప్రజెంటేటివ్ జేమిసన్ గ్రీర్‌తో సమావేశానికి గోయల్ సిద్ధమవుతున్నారు. సుంకాల ప్రభావం, ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాలపై చర్చించే వీలున్నట్టు తెలుస్తున్నది. కెనడా, మెక్సికోలపై విధించిన సుంకాలను తగ్గించే అవకాశాలున్నట్టు లుట్నిక్ ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొనడంతో కొద్దిరోజులు అక్కడే ఉండైనా టారిఫ్‌ల అంశాన్ని ఓ కొలిక్కి తేవాలని చూస్తున్నట్టు చెప్తున్నారు. కాగా, అమెరికాను శాంతింపజేయడానికి అక్కడి నుంచి దిగుమతయ్యే హై-ఎండ్ మోటర్ సైకిల్స్‌పై 20 శాతం, బోర్బన్ విస్కీ టారిఫ్‌లను 50 శాతం మేర భారత్ తగ్గించింది. ఇతర టారిఫ్‌లను సమీక్షించడంతోపాటు రక్షణ పరికరాలను అగ్రరాజ్యం నుంచి కొనుగోలు చేస్తామన్న హామీని కూడా ఇచ్చింది. అయినప్పటికీ టారిఫ్‌ల విషయంలో ట్రంప్ దూకుడుగానే ఉన్నారు. ఈ క్రమంలోనే గోయల్ అమెరికా బాట పట్టారు. ఇక అమెరికా సుంకాల వల్ల భారత్‌కు ఏటా 7 బిలియన్ డాలర్ల వరకు నష్టం వాటిల్లవచ్చన్న అంచనాలు వినిపిస్తున్నాయి.

లాభాల్లో సూచీలు

- ఎట్టకేలకు ఒక్క శాతానికిపైగా పెరిగిన సెన్సెక్స్, నిఫ్టీ

ముంబై, మార్చి 5: దేశీయ స్టాక్ మార్కెట్లు కదంతొక్కాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన సానుకూల అంశాలకు తోడు దేశీయంగా యుటిలిటీ, పవర్ రంగ షేర్లు భారీగా పుంజుకోవడంతో సూచీలు ఒక్క శాతానికి పైగా లాభపడ్డాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్‌ల యుద్ధానికి తెరలేపడంతో గత నెలరోజులుగా తీవ్ర ఒడిదుడులకు గురైన సూచీలు బుధవారం భారీగా లాభపడ్డాయి. ఇంట్రాడేలో 900 పాయింట్లకు పైగా లాభపడిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు 740.30 పాయింట్లు లేదా 1.01 శాతం అందుకొని తిరిగి 73 వేల పాయింట్ల పైన 73,730.23 వద్ద ముగిసింది. గత పది సెషన్లుగా నష్టపోయిన ఎన్ఎస్ఈ నిఫ్టీ 254.65 పాయింట్లు లేదా 1.15 శాతం అందుకొని 22,337.30 వద్ద స్థిరపడింది. ఇంట్రాడేలో 300 పాయింట్లకు పైగా పెరిగింది. అలాగే బీఎస్ఈ స్మాల్‌క్యాప్ ఇండెక్స్, మిడ్‌క్యాప్ ఇండెక్స్‌లు రెండు శాతానికి పైగా బలపడ్డాయి.

8 లక్షల కోట్లు పెరిగిన సంపద

స్టాక్ మార్కెట్లు భారీగా లాభపడటంతో మదుపరులు ఖుషి అవుతున్నారు. గత కొన్ని రోజులుగా నష్టాలే పరమావధిగా కొనసాగిన సూచీలు బుధవారం భారీగా పుంజుకోవడంతో మదుపరుల సంపద 8 లక్షల కోట్ల మేర పెరిగింది. దీంతో బీఎస్ఈలో లిస్టైన సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ విలువ రూ.7,97,247.7 కోట్లు పెరిగి రూ.3,93,04,041.75 కోట్లు(4.51 ట్రిలియన్ డాలర్లు)గా నమోదైంది. భారత్‌పై సుంకాలను విధించడానికి ట్రంప్ సిద్ధమవుతున్నప్పటికీ మదుపరుల్లో సెంటిమెంట్‌పై ఎలాంటి ప్రభావం చూపలేదని జియోజిట్ ఫైనాన్షియల్ సర్వీసెస్ హెడ్ వినోద్ నాయర్ తెలిపారు.

బ్యాంకింగ్ వ్యవస్థలోకి 2 లక్షల కోట్లు

ముంబై, మార్చి 5: నిధులు లేక సతమతమవుతున్న బ్యాంక్‌లకు శుభవార్తను అందించింది రిజర్వుబ్యాంక్. బ్యాంకింగ్ వ్యవస్థలోకి భారీగా నిధులు చొప్పించడానికి సిద్ధమవుతున్నది. బహిరంగ మార్కెట్ కార్యకలాపాల ద్వారా సెక్యూరిటీల కొనుగోలు, డాలర్-రూపాయి స్వాప్ వంటి చర్యల ద్వారా నెల రోజుల వ్యవధిలో రూ.1.9 లక్షల కోట్ల నిధులను బ్యాంకింగ్ వ్యవస్థలోకి తీసుకురావాలని నిర్ణయించింది. ఫిబ్రవరి 28న 10 బిలియన్ డాలర్లకు సమానమైన డాలర్-రూపాయి వేలాన్ని నిర్వహించిన సెంట్రల్ బ్యాంక్..లిక్విడిటీని మరింత పెంచేందుకు చర్యలు చేపట్టింది. ఓపెన్ మార్కెట్ ద్వారా రూ.1 లక్షల కోట్లకు సమానమైన ప్రభుత్వ సెక్యూరిటీలను కొనుగోలు చేయబోతున్నది. వీటిలో రూ.50 వేల కోట్లు చొప్పున ఈ నెల 12, 18న రెండు విడుతలుగా కొనుగోలు చేస్తున్నది.

స్వీడన్‌కు చెందిన లగ్జరీ కార్ల తయారీ సంస్థ వోల్వో.. దేశీయంగా లగ్జరీ కార్లకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని సరికొత్త మాడల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఎక్స్‌సీ 90 పేరుతో విడుదల చేసిన ఈ కారు ధర రూ.1.03 కోట్లుగా నిర్ణయించింది.

అల్ట్రావాయిలెట్ తొలి ఈ-స్కూటర్

బెంగళూరు, మార్చి 5: ఎలక్ట్రిక్ ప్రీమియం మోటర్‌సైకిళ్ల తయారీ సంస్థ అల్ట్రావాయిలెట్..తాజాగా స్కూటర్ల విభాగంలోకి అడుగుపెట్టింది. తన తొలి ఎలక్ట్రిక్ స్కూటర్ టెసెరాక్ట్‌తోపాటు మోటర్‌సైకిల్ షాక్‌వేవ్‌ను కూడా దేశీయ మార్కెట్‌కు పరిచయం చేసింది. ఈ స్కూటర్ ప్రారంభ ధర రూ.1.2 లక్షలుగా నిర్ణయించింది. ఈ ధర తొలి 10 వేల యూనిట్లకు మాత్రమే వర్తించనున్నదని, ఆ తర్వాత స్కూటర్ ధరను రూ.1.45 లక్షలకు పెంచనున్నట్టు కంపెనీ సీఈవో, కో-ఫౌండర్ నారాయణ్ సుబ్రమణ్యం తెలిపారు. అలాగే ఈ-బైక్ షాక్‌వేవ్ ప్రారంభ ధర రూ.1,49,999గా నిర్ణయించింది. ఈ ధర తొలి వెయ్యి బైకులకు మాత్రమే వర్తించనున్నదని, ఆ తర్వాత ఈ బైకును రూ.1.75 లక్షలకు సవరించనున్నట్టు ఆయన చెప్పారు. సింగిల్ చార్జింగ్‌తో 260 కిలోమీటర్లు ప్రయాణించనున్నది.

కాంగ్రెస్‌లో రెడ్లదే రాజ్యం

- వారిపై ఎలాంటి క్రమశిక్షణ ఎలాంటి చర్యలూ ఉండవు
- బీసీ కులగణన సర్వేను సైతం పార్టీలోని రెడ్లే నిర్వహించారు
- రాజ్యాధికారంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ప్రాధాన్యం తగ్గిపోయింది
- కాంగ్రెస్ సీనియర్ నేత మధుయాష్కీ గౌడ్ సంచలన ఆరోపణలు

హైదరాబాద్, మార్చి 5(నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ పార్టీలో రెడ్డి వర్గం నేతలదే రాజ్యమని, రెడ్లు, అగ్రకుల నేతలు ఎలాంటి క్రమశిక్షణను ఉల్లంఘించినా వారిపై చర్యలు ఉండవని ఆ పార్టీ సీనియర్ నేత మధుయాష్కీ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. గాంధీభవన్‌లో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సొంత పార్టీ ఎమ్మెల్యేపై కాంగ్రెస్ క్రమశిక్షణ సంఘం అధ్యక్షుడు చిన్నారెడ్డి బహిరంగంగా ఆరోపణలు చేశారని, ఆయనపై ఏ చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు. క్రమశిక్షణ సంఘం అధ్యక్షుడే క్రమశిక్షణ తప్పారని విమర్శించారు. కిందిస్థాయి కార్యకర్త నుంచి ఎంత పెద్ద వారైనా.. పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘిస్తే చర్యలు ఒకేవిధంగా ఉండాలన్నది తన అభిమతమని, వ్యక్తిగత ఇష్టాయిష్టాలకు తావు ఉండకూడదని చెప్పారు. గతంలో కొందరు పెద్ద నాయకులకు నోటీసులు ఇచ్చి చర్యలు తీసుకోకపోవడంపై అప్పటి పీసీసీ అధ్యక్షుడు, క్రమశిక్షణ సంఘం చైర్మన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మధుయాష్కీ ఓ యూట్యూబ్ చానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో సంచలన వ్యాఖ్యలు చేశారు. బీసీల కోసం నిర్వహించిన కులగణనను సైతం అగ్రకుల నేతలే డిసైడ్ చేస్తున్నారని ఆరోపించారు. బీసీ కులగణనపై జరిగిన సమావేశానికి బీసీ నేతనైన తనను పిలవకుండా జానారెడ్డి, కేశవరావును పిలిచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీలో బీసీలకు ఒక న్యాయం, ఇతరులకు ఒక న్యాయం జరుగుతున్నదని ఆరోపించారు. తీన్మార్ మల్లన్న లేవనెత్తుతున్న అంశాలపై వివరణ ఇవ్వాల్సింది సీఎం రేవంత్‌రెడ్డేనని స్పష్టం చేశారు.

బీజేపీలోకి వస్తే రేవంత్‌ని ఆహ్వానిస్తాం

- ఫ్యూచర్‌సిటీకి లోటస్ పేరు పెడితే కేంద్రం నుంచి అనుమతులు ఇస్తాం
- విలేకరుల సమావేశంలో బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్

హైదరాబాద్, మార్చి 5(నమస్తే తెలంగాణ): సీఎం రేవంత్‌రెడ్డి బీజేపీలో చేరుతానంటే వ్యక్తిగతంగా తాను ఆహ్వానిస్తానని ఆ పార్టీ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. బుధవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సీఎం పదవి నుంచి తొలగిస్తే రేవంత్‌రెడ్డి చూస్తూ ఊరుకుంటాడా అని ప్రశ్నించారు. అదే జరిగితే తాను స్వయంగా బీజేపీలోకి ఆహ్వానిస్తానని తెలిపారు. కాంగ్రెస్ నేతలు, రేవంత్‌రెడ్డి తనకు మిత్రులేనని పేర్కొన్నారు. ఫ్యూచర్ సిటీ కోసమే రేవంత్‌రెడ్డి ప్రధాని మోదీని మంచోడని పొగుడుతున్నారని వివరించారు. ఫ్యూచర్ సిటీకి లోటస్ అని పేరు పెడితే.. కేంద్రం నుంచి అన్ని అనుమతులు ఇస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పాలనాపరమైన శూన్యత కనిపిస్తున్నదని.. దీనికి ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలే నిదర్శనమని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తున్నా.. కిషన్‌రెడ్డి అడ్డుపడుతున్నారని రేవంత్ వ్యాఖ్యలను ఆయన ఖండించారు. తెలంగాణకు ప్రధాని మోదీ ఏడు జవహర్ నవోదయ విద్యాలయాలు ఇచ్చారని ఈ సందర్భంగా గుర్తుచేశారు.

నేడు రాష్ట్ర క్యాబినెట్ సమావేశం

- 35 అంశాలతో ఎజెండా

హైదరాబాద్, మార్చి 5 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర క్యాబినెట్ సమావేశం గురువారం మధ్యాహ్నం 2 గంటలకు సచివాలయంలో జరుగనున్నది. ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగే ఈ సమావేశం కోసం 35 అంశాలతో ఎజెండాను సిద్ధం చేసినట్లు సమాచారం. ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ ఏర్పాటు, యాదాద్రి టెంపుల్ బోర్డు ఏర్పాటు, హెచ్‌ఎండీఏ యాక్టు సవరణ, నూతన టూరిజం పాలసీ, నూతన మైనింగ్ పాలసీ, భూభారతి చట్టం మార్గదర్శకాలు, బీర్ల ధర పెంపుపై ఎక్సైజ్ శాఖ నోట్, ఎండోమెంట్ యాక్ట్ సవరణ తదితర అంశాలు ఎజెండాలో ఉన్నట్టు తెలిసింది.

హోంగార్డులను స్వరాష్ట్రానికి బదిలీ చేయాలి

- హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శికి ఏఐవైఎఫ్ విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 5(నమస్తేతెలంగాణ) : ఆంధ్రప్రదేశ్‌లో పనిచేస్తున్న తెలంగాణ హోంగార్డులను స్వరాష్ట్రానికి బదిలీ చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర సమితి డిమాండ్ చేసింది. బుధవారం హోంగార్డుల పక్షాన సచివాలయంలో హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తాకు ఏఐవైఎఫ్ బృందం వినతిపత్రం అందజేసింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, వర్కింగ్ ప్రెసిడెంట్ నేర్లకంటి శ్రీకాంత్ మాట్లాడారు. 11 ఏండ్లుగా తెలంగాణ హోంగార్డులు ఏపీలో, తెలంగాణలో ఆంధ్రప్రదేశ్ హోంగార్డులు పనిచేస్తూ ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.

తిరుమలాయపాలెం తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న రాకాశితండా వరద బాధితులు

పొంగులేటి గారూ.. హామీల సంగతేంటి

- తహసీల్దార్‌కు రాకాశితండా వరద బాధితుల వినతి

తిరుమలాయపాలెం, మార్చి 5: 'మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారూ.. మా గ్రామం ఆకేరు వరద ప్రవాహానికి గురైన సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయండి' అంటూ ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం రాకాశితండా ముంపు బాధితులు కోరారు. ఈ మేరకు బుధవారం వారు తహసీల్దార్ రామకృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 'గత వర్షాకాలంలో ఆకేరు ప్రవాహంలో తండా ముంపునకు గురైనప్పుడు ఇచ్చిన హామీకి ఆరు నెలలైందని తెలిపారు.

8న మహిళా సదస్సు

హైదరాబాద్, మార్చి 5 (నమస్తేతెలంగాణ): జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ నెల 8న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న సదస్సుకు అన్ని ఏర్పాట్లు చేయాలని సీఎస్ శాంతికుమారి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనే అవకాశమున్నదని, కాబట్టి పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.

ఎమ్మెల్సీ సీటివ్వండి: సీపీఐ

హైదరాబాద్, మార్చి 5 (నమస్తేతెలంగాణ): ఒప్పందం ప్రకారం సీపీఐకి ఎమ్మెల్సీ స్థానం ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డిని సీపీఐ బృందం కోరింది. బుధవారం సీఎం రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు నేతృత్వంలోని బృందం కలిసింది.

మెడికల్ కాలేజీల పనులను పూర్తిచేయాలి: రాజనర్సింహ

హైదరాబాద్, మార్చి 5 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో నూతనంగా నిర్మిస్తున్న మెడికల్ కాలేజీల పనులను వేగంగా పూర్తి చేయాలని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశించారు. బుధవారం ఆరోగ్య శ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ కార్యాలయంలో నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్షలో ఆయన మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరం నాటికి మెడికల్ కాలేజీలను సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.

మంత్రి సురేఖకు సోనియా లేఖ

హైదరాబాద్, మార్చి 5(నమస్తే తెలంగాణ) : కాళేశ్వర, ముక్తీశ్వర స్వామి మహ కుంభాభిషేకాన్ని ఘనంగా నిర్వహించినందుకు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను అభినందిస్తూ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ లేఖ రాశారు. త్రివేణి సంగమం జలాలకు ఎంతో ప్రత్యేకత ఉన్నదని పేర్కొన్నారు.

మూడు క్యాటగిరీలుగా పదవుల పంపకం

- కాంగ్రెస్ ఇన్‌చార్జి మీనాక్షి నిర్ణయం
- నేడు ఢిల్లీకి పీసీసీ అధ్యక్షుడు పయనం
- సీఎం రేవంత్ కూడా వెళ్లే అవకాశం

హైదరాబాద్, మార్చి 5(నమస్తే తెలంగాణ): కాంగ్రెస్‌లో పదవుల పంపకాన్ని మూడు క్యాటగిరీలుగా చేయాలని నిర్ణయించినట్టు సమాచారం. ఈ మేరకు పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ కీలక నిర్ణయం తీసుకున్నట్టు తెలిసింది. పార్టీలోని నేతలను మూడు క్యాటగిరీలుగా విభజించాలని నిర్ణయించినట్టు సమాచారం. తొలి నుంచి పార్టీలో ఉన్న వారిని ఒక క్యాటగిరి, అసెంబ్లీ ఎన్నికలకు ముందు పార్టీలో చేరిన వారిని రెండో క్యాటగిరి, అధికారంలోకి వచ్చిన తర్వాత చేరిన వారిని మూడో క్యాటగిరీగా గుర్తించాలని నిర్ణయించినట్టు తెలిసింది. ఈ ఫార్ములా ఆధారంగా పదవుల సంఖ్యను బట్టి, పార్టీకి చేసిన సేవల ఆధారంగా పదవులు ఇవ్వాలని నిర్ణయించినట్టు సమాచారం.

సీఎం రేవంత్‌తో మీనాక్షి భేటీ

మీనాక్షి నటరాజన్ రాష్ట్ర పర్యటన బుధవారం ముగిసింది. రెండురోజులపాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, పార్టీ సీనియర్ నేతలతోపాటు పార్లమెంటు నియోజకవర్గాలవారీగా రాష్ట్రంలో పార్టీ, ప్రభుత్వ పనితీరుపై ఆమె సమావేశాలు నిర్వహించారు. బుధవారం ఉదయం పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆయన నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం గాంధీభవన్‌కు చేరుకున్న మీనాక్షి నటరాజన్ పార్టీ అనుబంధ సంఘాలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె పార్టీ నేతలకు గట్టి వార్నింగ్ ఇచ్చారు. తాను స్ట్రిక్ట్‌గా ఉంటానని, తనతీరు నచ్చకపోతే అధిష్ఠానానికి ఫిర్యాదు చేసినా తనకు ఎలాంటి అభ్యంతరం లేదని పేర్కొన్నారు. ఎవరు పనిచేస్తున్నారో, ఎవరు యాక్టింగ్ చేస్తున్నారో తన వద్ద సమాచారం ఉన్నదని ఆమె చెప్పడంతో నేతలు కంగుతిన్నారు. పార్టీ అభివృద్ధికి పనిచేయాలని, పార్టీ అంతర్గత వ్యవహారాలను బయట చర్చించకూడదని వార్నింగ్ ఇచ్చారు. ఎవరైనా పార్టీ గీత దాటితే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం పార్టీ సీనియర్ నేత కే జానారెడ్డితో మీనాక్షి నటరాజన్ ప్రత్యేకంగా సమావేశమై, పార్టీ పరిస్థితిపై చర్చించినట్టు సమాచారం. గాంధీభవన్ వేదికగా జరిగిన ఆదిలాబాద్ లోక్‌సభ నియోజకవర్గ సమీక్షా సమావేశంలో మంత్రి సీతక్క కీలక వ్యాఖ్యలు చేసినట్టు సమాచారం. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో నియోజకవర్గ ఇన్‌చార్జీల పనితీరు బాగోలేదని, అందుకే బాధ్యతల నుంచి తప్పుకోవాలని నిర్ణయించుకున్నానని చెప్పినట్టు తెలిసింది.

7న ఢిల్లీ సీఎం

సీఎం రేవంత్‌రెడ్డి మరోసారి ఢిల్లీ వెళ్లనున్నారు. ఒక ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆయన శుక్రవారం ఢిల్లీకి వెళ్తున్నట్టు సమాచారం. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక, కార్పొరేషన్ పదవుల భర్తీ, కాంగ్రెస్ కమిటీల కూర్పు అంశాలపై రాష్ట్ర నేతలతో పార్టీ అధిష్ఠానం కీలక సమావేశం నిర్వహించనున్నది.

రేపే బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35 ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 8.00,11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

SVC యాదగిరి ఎ/సి - సంతోష్‌నగర్ 11.00AM,2.00PM
SVC శ్రీలక్ష్మి/ ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.15,6.15,9.30
SVC ఈశ్వర్ 70 ఎ/సి - అత్తాపూర్ 8.00,11.00,2.00
SVC సంగీత 70 ఎ/సి - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
రాజధాని డీలక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
SVC శివశక్తి 70 ఎంఎం ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00

సంధ్య 35 - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 8.00,11.00,2.00,6.00,9.00
సంధ్య 70 - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 8.00AM
దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 8.00AM
వెంకటరమణపద్మావతి - కాచిగూడ 11.15,2.30,6.30PM
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
మల్లికార్జున - కూకట్‌పల్లి 8.00,11.30,2.30,6.30,9.30
భ్రమరాంబ - కూకట్‌పల్లి 8.00AM
తారకరామ ఎ/సి - కాచిగూడ 11.00AM,9.00PM
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00,2.00,6.00,9.00
విజేత ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
సంపూర్ణ - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00
రంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
శ్రీరాములు - మూసాపేట్ 8.00,11.30,2.30,6.30,9.30
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 8.00,11.15,2.30PM
వైజయంతి - నాచారం 11.00,2.00PM
తాక్యూరి - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00
గోకుల్ - ఎర్రగడ్డ 8.00AM
శ్రీకృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
VLS శ్రీదేవి - చిలకలగూడ 11.15,2.30,6.00,9.00
BR హైటెక్ - మాదాపూర్ 8.00AM
స్వప్న 70 ఎ/సి - కాటేదాన్ 2.15,9.00PM
లక్ష్మీకళామందిర్ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
ముకుంద్ ఎ/సి - మేడ్చల్ 8.00PM
లక్ష్మి ఎ/సి - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00

PRASADS ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 10.00,3.00,5.55,10.45
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 4.55,11.00PM
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.10,4.25,7.40PM
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.45,4.15,7.35,11.00
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 10.10,2.10,4.00,7.15,10.30
PVR గలేరియా - పంజాగుట్ట 10.25,1.05,7.35,10.50
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 10.15,1.15,7.35,10.50
PVR పివిఆర్ - మూసారంబాగ్ 10.25,1.40,7.25,10.40
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి 10.00,1.15,7.05PM
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 10.25,7.40,10.55PM
PVR ATRIUM మాల్ - గచ్చిబౌలి 10.35,4.20,10.55PM
PVR PRISM మాల్ - గచ్చిబౌలి 10.15,4.50,10.40PM
Cinépolis లులు మాల్ - కూకట్‌పల్లి 11.00,11.00PM
Cinépolis CCPL - మల్కాజ్‌గిరి 10.30,4.40,11.00PM
Cinépolis డి.ఎల్.ఎఫ్ - ఉప్పల్ 10.00,8.20,11.00PM
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ 10.30,4.40,7.55PM
Cinépolis సుధ - శాలిబండ 2.00,10.05PM
Cinépolis టిఎస్ఆర్ - కొంపల్లి 10.45,2.00,7.30,10.45
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.00,1.15,7.40,10.50
INOX జి.ఎస్.ఎం - మదీనాగూడ 10.10,4.25,7.40PM
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ 1.00,4.15,7.25PM
INOX సత్వనెక్లెస్ మాల్స్ - కవాడిగూడ 10.00,1.15,7.40,10.50
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్ 10.30,1.45,7.15,10.30
మిరాజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 10.10,4.20,10.50PM
మిరాజ్ సినిమాస్ - ఐడిపిఎల్ 10.10,4.20,10.50PM
మిరాజ్ సినిమాస్ - చందానగర్ 10.10,4.20,10.50PM
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.00,7.40PM
లక్ష్మీనరసింహ - మియాపూర్ 10.00,7.40PM
AMB ఏఎంఆర్ - మౌలాలి 1.00,4.15,10.30,7.30
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.40,1.40,7.40PM
ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.30,1.35,4.30,7.25,10.30
ASIAN ఎం.జె.ఆర్ - నారపల్లి 10.40,4.35,10.30PM
GPR జిపిఆర్ - కూకట్‌పల్లి 10.30,4.30,7.30,10.30
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 11.00,1.30,5.10PM
ASIAN ఏషియన్‌రాధిక - కాప్రా 10.35,4.30,7.35PM
ASIAN సినీప్లానెట్ - కొంపల్లి 10.40,1.35,7.25PM
AMB ఏఎంబి ఎ/సి - గచ్చిబౌలి 9.45,1.00,7.15,10.25
ఏఏఏ ఎ/సి - అమీర్‌పేట్ 10.00,1.00,4.10,10.15
ASIAN లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్ 11.30,6.30PM
MUKTA విజయలక్ష్మి - ఎల్బీనగర్ 11.00,4.30PM
TIVOLI టివోలి - సికింద్రాబాద్ 10.30,1.30,7.30PM
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,6.00PM
ASIAN షా కాంప్లెక్స్ - చింతల్ 11.15,6.15PM
MOVIETIME స్కైమాల్ - సనత్‌నగర్ 10.00,4.00PM
MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి 8.00,11.00,8.00PM
ASIAN సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.40,1.35,4.30,7.25,10.30
జెపి - చందానగర్ 10.35 1.35,4.30,7.25,10.30

రాధిక ఎ/సి - వరంగల్
జెమిని కాంప్లెక్స్ - వరంగల్
పివిఆర్‌యస్2 - వరంగల్
శ్రీదేవి ఎ/సి - హన్మకొండ
SVC శ్రీతిరుమల - ఖమ్మం
SVC సూర్యకళామందిర్ - మహబూబాబాద్
మమత ఎ/సి - కరీంనగర్
SVC ప్రతిమ - కరీంనగర్
ముక్తాశ్రీనివాస - కరీంనగర్
నటరాజ్ ఎ/సి - హుజూరాబాద్
లలితమహల్ - నిజామాబాద్
గీతాఉషాప్రసాద్ - నిజామాబాద్
పివిఆర్‌వేణు - నిజామాబాద్
నటరాజ్ 70 - ఆదిలాబాద్
SVC దేవి ఎ/సి - జనగామ
SVC పూర్ణ - కొత్తగూడెం
శ్రీనివాస - గోదావరిఖని
బాలాజీ ఎ/సి - జగిత్యాల
శ్రీరామ ఎ/సి - సుల్తానాబాద్
సాయిరామ్ ఎ/సి - అచ్చంపేట్
రాఘవేంద్ర ఎ/సి - మక్తాల్
యస్ఆర్ శ్రీనివాస - మంథని
పివిఆర్ సినిమాస్ - ఆర్మూర్
శ్రీనివాస - మహబూబ్‌నగర్
రాఘవేంద్ర - జడ్చర్ల
SVC మల్లిప్లెక్స్ - గద్వాల్
SVC నటరాజ్ - నల్గొండ
భద్రాద్రి ఎ/సి - భువనగిరి
వెంకటేశ్వర - మిర్యాలగూడ
విట్రోస్ ఎ/సి - మిర్యాలగూడ
నవ్య ఎ/సి - సూర్యాపేట్
తిరుమల ఎ/సి - సూర్యాపేట్
విష్ణురామ్ ఎ/సి - కోదాడ
శ్రీనివాస ఎ/సి - సత్తుపల్లి
శ్రీరామ ఎ/సి - వనపర్తి
రామకృష్ణ ఎ/సి - తొర్రూర్
అశోక ఎ/సి - కల్వకుర్తి
సితార ఎ/సి - సంగారెడ్డి
వి.శాంతి ఎ/సి - కామారెడ్డి
అశోక ఎ/సి - హన్మకొండ
విమల్ ఎ/సి - సిరిసిల్ల
సినిమ్యాక్స్ ఎ/సి - మెదక్
SVC సినిమాస్ - మంచిర్యాల
విజయ్‌భాస్కర్ - భద్రాచలం
అన్నపూర్ణ ఎ/సి - జమ్మికుంట
తిరుమల 70 ఎ/సి - నిర్మల్
బాలాజీ 70 - బెల్లంపల్లి
శాంతి 70 ఎ/సి - మధిర
వెంకటేశ్వర 70 - సిద్దిపేట్
జ్యోతి 70 - సదాశివపేట్
మోహన్ 70 - జహీరాబాద్
సంతోష్ 70 ఎ/సి - గజ్వేల్
SVC తిరుమల - తాండూరు
సినిమ్యాక్స్ - వికారాబాద్
మిరజ్ ఎ/సి - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
కొడాలి సంగమేశ్వర - సింధనూర్
అపర్ణ 70ఎంఎం/సి - మాన్వీ